క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి స్పందన


రక్తదానం చేస్తున్న ఓ యువకుడు

బెల్లంపల్లి: పట్టణంలోని లక్ష్మీనారాయణ హన్మాన్ ఆలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మార్వాడీ యువమంచ్, రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ప్రశంసపత్రాలు అందజేశారు. మార్వాడీ యువమంచ్ పట్టణ అధ్యక్షుడు అజయ్‌కుమార్ లోయ, రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజ్‌మెంట్ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, రాజస్థానీ మహిళా మండలి అధ్యక్షురాలు అనురాధ, సుష్మ లాహోటి, మార్వాడీ యువమంచ్‌మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ మారు, చంద్రకాంత్ తోస్నీవాల్, రెడ్‌క్రాస్ సొసైటీ బెల్లంపల్లి డివిజన్ సభ్యుడు సూరం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీపీ, సర్పంచులు


ఎమ్మెల్యే వివేక్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

కోటపల్లి: మండలంలోని సర్వాయిపేట, వెలమపల్లి, కోటపల్లి పంచాయతీల నూతన భవన నిర్మాణాల ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యే వివేక్‌ను ఎంపీపీ సురేఖ, సర్పంచులు రాగం రాజక్క, వసంతకుమారి కోరారు. శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నాయకులు రామన్న, స్వామి, ఆరవింద్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతగా నార్లాపూర్ జట్టు


ట్రోఫీ అందిస్తున్న ఎస్సై చంద్రకుమార్

మందమర్రిరూరల్: మండలంలోని సారంగపల్లిలో తెలంగాణ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న గడ్డం వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీల్లో నార్లపూర్ జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నార్లాపూర్, కొత్తూరు జట్లు తలపడగా నార్లాపూర్ జట్టు గెలిచింది. విజేత జట్టుకు ఎస్సై చంద్రకుమార్ ట్రోఫీని అందించారు. నిర్వాహకులు చిప్పకుర్తి శ్రీనివాస్, శివకుమార్, కిశోర్, ప్రవీణ్, మాజీ సర్పంచ్ కమలమనోహర్‌రావు, చంద్రకళ, రాములు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఇవ్వండి


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రణయ్‌కుమార్

తాండూర్: 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్లాన్‌లో భాగంగా శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల ప్రహరీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు రూ.23 లక్షలు మంజూరు కానున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని సభ్యులకు సూచించారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీలు సిరంగి శంకర్, మొగిలి శంకర్, మాసాడి శ్రీదేవి, శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


బహుమతులు అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

బెల్లంపల్లిరూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చంద్రవెల్లి సర్పంచ్ అశోక్‌గౌడ్ అన్నారు. చంద్రవెల్లి గ్రామంలో ఇటీవల రాజ్‌కుమార్ స్పోర్ట్స్ లీగ్ నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యదర్శి ప్రశాంత్, నాయకులు లక్ష్మణ్, వామన్‌రావ్ శర్మ, శ్రీనివాస్, గ్రామస్తుడు గజెల్లి రాజ్‌కుమార్ యువకులు పాల్గొన్నారు.


మంచిర్యాలలో జెండావందనంలో డీసీసీ అధ్యక్షురాలు సురేఖ


క్యాతనపల్లిలో..


మందమర్రిలో.. జెడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి


మంచిర్యాలటౌన్: జాతీయ జెండావిష్కరిస్తున్న బీజేపీ నేతలు


మంచిర్యాలలో.. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు


జిల్లా కోర్టు ప్రాంగణంలో ..


ఎల్‌ఐసీ కార్యాలయంలో..

జాతీయజెండా రెపరెపలు

సాక్షి నెట్‌వర్క్: 75వ గణతంత్ర వేడుకలను జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మందమర్రిలోని మూడో జోన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బెల్లంపల్లిలోని మున్సిపల్, కాంగ్రెస్ కార్యాలయాలు, ప్రెస్‌క్లబ్ తదితర చోట్ల ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాలలో డీసీసీ అధ్యక్షురాలు సురేఖ జాతీయ జెండాలను ఎగురవేశారు.

- జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సీఈవో కె.నరేందర్, మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మారుతి ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, మాదంశెట్టి సత్యనారాయణ, నల్ల శంకర్, ప్రకాశ్ నాయక్, మెరుగు మహేశ్వరి, అనిత పాల్గొన్నారు.
- డీసీసీ అధ్యక్షురాలు సురేఖ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.
- మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తన నివాసం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు విజిత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ తిరుపతి, కౌన్సిలర్ హరికృష్ణ పాల్గొన్నారు.
- బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద, అర్చన టెక్స్ చౌరస్తా వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీశ్ జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ పాల్గొన్నారు.
- డీసీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తిరుపతిరెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రాజు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.
- జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి బి.శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య పాల్గొన్నారు.
- జిల్లా ఎక్సైజ్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సీఐ నరేందర్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.
- జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్‌సింగ్, ఎఫ్‌డీఓ వినయ్‌కుమార్ సాహు, డిప్యూటీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.
- మంచిర్యాల అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అగ్నిమాపక శాఖ అ . ధికారి అజయ్‌బాబు,కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.
- బెల్లంపల్లిలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో హరికృష్ణ, కాంటా చౌరస్తా, శాంతిఖని ఆటో స్టాండ్ల వద్ద, ఏఎంసీ కేంద్రం వద్ద ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ సభ్యుడు ప్రవీణ్, 11 వార్డు అంగన్‌వాడీ కేంద్రం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, పోలీసు డివిజనల్ కార్యాలయంలో ఏసీపీ సదయ్య జాతీయ జెండాలను ఎగురవేశారు.
- జిల్లా కేంద్రంలోని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో డీఆర్‌డీవో బి.శేషాద్రి, జిల్లా తూనికలు కొలతల శాఖ కార్యాలయంలో సహాయ తూనికలు కొలతల అధికారి శంకర్, జిల్లా సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉపాధి కల్పన అధికారి కౌశిక వెంకటరమణ జాతీయ జెండా ఆవిష్కరించారు.
- మందమర్రి ఏరియాలోని ఏఐటీయూసీ ఆఫీస్ వద్ద బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, టీబీజీకేఎస్,ఐఎన్టీయూసీ,హెచ్‌ఎంఎస్‌కార్యాలయాల వద్ద, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ కార్యాలయాల వద్ద నేతలు జెండాలు ఎగురవేశారు.


బెల్లంపల్లి: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్


చెన్నూర్ మున్సిపాలిటీలో..

- మంచిర్యాలలోని అల్ఫోర్స్, నారాయణ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్టీసీ డిపోలో మువ్వెన్నెల పతాకాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్‌రవీంద్రనాథ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంస్థ పురోభివృద్ధిలో తనవంతుగా కృషి చేసిన పలువురు ఉద్యోగులకు అభినందన ప్రతం చేయగా మరికొందికి నగదు పురస్కారం అందజేశారు.


సీపీఐ కార్యాలయంలో..


తూనికలు కొలతల కార్యాలయంలో..


గుడిపేట బెటాలియన్‌లో..


డీసీపీ కార్యాలయంలో


జిల్లా పోస్టల్ కార్యాలయంలో..


తాండూర్‌లో..


జన్నారం: కలమడుగు పాఠశాలలో..


కన్నెపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


నస్పూర్: జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే


నెన్నెల తహసీల్దార్ కార్యాలయంలో..


వేమనపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


లక్సెట్టిపేట: తహసీల్దార్ కార్యాలయంలో


దండేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


చెన్నూర్‌రూరల్: ఎర్రగుంటపల్లిలో ర్యాలీ


కాసిపేటలో..


మంచిరాల్యలలోని అల్ఫోర్స్ పాఠశాలలో..


కోటపల్లిలో..


హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


బెల్లంపల్లిరూరల్: లంబాడితండాలో..


భీమారంలో..

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

నెన్నెల: మండలంలోని మైలారం ఉన్నత పాఠశాలకు చెందిన గంత వైష్ణవిని గ్రామపెద్దలు ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు. విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభకనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావడం హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థిని పాల్గొంటారని హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, పీఈటీ సాంబమూర్తి తెలిపారు. రవాణా ఖర్చుల కోసం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేశారు.

వ్యాసరచనలో తృతీయ విద్యార్థికి..

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కుశ్నపల్లి పాఠశాలకు చెందిన ఎం.హారిక తృతీయ బహుమతి సాధించింది. ఆమెను అభినందిస్తూ కుశ్నపల్లి గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ సంధ్య సన్మానించారు.


వైష్ణవిని సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

రింగ్ బస్సు పునఃప్రారంభం

వేమనపల్లి: వేమనపల్లికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బెల్లంపల్లి రింగ్ బస్సు మళ్లీ పునఃప్రారంభమైంది. గత 40 రోజుల క్రితం రింగ్ బస్సు ప్రారంభమైంది. ప్రయాణికుల రద్దీ లేక ఆర్టీసీ అధికారులు ఈ సేవలను నిలిపివేశారు. నీల్వాయి ఎంపీటీసీ ఆర్.సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్‌అలీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. డిపో మేనేజర్ రవీంద్రనాథ్‌తో మాట్లాడి బస్సు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ స్వర్ణలత, సర్పంచ్ మధుకర్‌లు వేమనపల్లికి వచ్చిన బస్సుకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.


బస్సుకు స్వాగతం పలుకుతున్న ఎంపీపీ, సర్పంచ్

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

మంచిర్యాలటౌన్: సంక్రాంతి పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని 5వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు గణతంత్ర వేడుకలు పురస్కరించుకుని కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనగా, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందించారు.

కార్మికవాడల్లో మువ్వన్నెల రెపరెపలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ కార్మికవాడల్లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల్లో యూనియన్ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. సీసీసీ కార్నర్‌లోని నరసయ్య భవన్ వద్ద ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్కే బాజీసైదా జాతీయ జెండాను ఎగురవేశారు. యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, నాయకులు మురళీధర్, కిషన్‌రావు పాల్గొన్నారు.

- నస్పూర్ కాలనీలోని హెచ్‌ఎంఎస్ కార్యాలయం వద్ద యూనియన్ కేంద్ర కార్యదర్శి గోళ్ల సత్తన్న జాతీయ జెండా ఆవిష్కరించారు. యూనియన్ బ్రాంచి కార్యదర్శి అనిల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
- ఆర్కే 5, ఆర్కే 6, ఎస్సార్పీ 3,3ఏ గనులపై ఐఎన్టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, డెప్యూటీ ప్రధాన కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.
- నస్పూర్ కాలనీలోని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు.

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియా జీఎం ఆఫీస్ వద్ద జాతీయ జెండాను జీఎం మనోహర్ ఆవిష్కరించారు. జీఎం ఆఫీస్ నుంచి స్థానిక సింగరేణి హైస్కూల్ వద్దకు సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు సవిత మనోహర్‌తో ర్యాలీగా వచ్చిన జీఎం హైస్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల చిన్నారులు వేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఏరియా ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఏరియా ఎస్వో టూ జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ సల్ల శ్యాంసుందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు పైడీశ్వర్, గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.


జాతీయ జెండా ఎగురవేస్తున్న మందమర్రి ఏరియా జీఎం మనోహర్

తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు

జన్నారం: తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. కలమడుగు వివేకానంద, ప్రభుత్వ ఉన్నత, స్లేట్ హైస్కూళ్లలో శుక్రవారం గణతంత్ర వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను నడిచి బడికి వెళ్లేవాడిని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ ఏటా ఇద్దరు పేద విద్యార్థులకు పదో తరగతి వరకు చదివిస్తానని, ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్నారు. సర్పంచ్ కార్తిక్‌రావు, ఉప సర్పంచ్ రాజగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, నేతలు రాజశేఖర్, సయ్యద్ ఇషాక్, మోహన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి,ఫసీఉల్లా, మాణిక్యం, బాలరాజు, శ్రీకాంత్, కరుణాకర్, సత్తన్న ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ముగిసిన క్రికెట్ పోటీలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): వేంపల్లిలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామ సామూహిక క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఎంపీటీసీ డేగ బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. దెబ్బటి దిలీప్ జట్టు విజయం సాధించగా రూ.4 వేల నగదును ఎస్సై నరేశ్‌కుమార్ అందజేశారు.

బ్యాగులు అందజేత

చెన్నూర్‌రూరల్: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా మండలంలోని దుగ్నెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు శుక్రవారం స్కూల్ బ్యాగులతోపాటు ఆట వస్తువులు, డ్రాయింగ్ కలర్ కిట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ సుధామూర్తి, ఎంపీటీసీ స్వప్న, హెచ్‌ఎంలు ప్రమిలారాణి, దుద్దిళ్ల శంకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్యసమావేశం

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శశికళ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గుర్రం మంగ అధ్యక్షతన నిర్వహించే సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరుకావాలని కోరారు.